విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 24, జూన్ 2025

ఆరుతడికి జీవం నింపిన వర్షం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలో కేసీ కెనాల్, తెలుగు గంగ ఆయకట్టుతోపాటు ఆయా గ్రామాలలో రైతన్నలు మినుము, బెండ, పెసర, ఇతర ఆరుతడి పంటలను సాగు చేశారు. గత రెండు వారాలకు పైగా సరైనటువంటి వర్షం లేకపోవడంతో ఆరుతడి పంటలు నీటి బెట్టకు వచ్చాయి. అయితే సోమవారం కురిసిన వర్షం ఆరుతడి పంటలకు జీవం పోసినట్లు అయింది. నీటి వసతి ఉన్న రైతులు, విద్యుత్ సౌకర్యం గల అన్నదాతలు ఆరుతడికి నీరు పెట్టినప్పటికి పొలం పూర్తిస్థాయిలో తడవక వర్షం కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలకు నేడు కురిసిన వర్షం వరమైందని పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు. బోరు బావులు వక్కిలేరు సమీప పొలాలు కేసీ కెనాన్ తెలుగు గంగ ఆయకట్టు భూములలో సుమారు 5, వేల హెక్టార్లలో ఆరుతడి స్వల్పకాలిక పంటల సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు.

పేద ప్రజలకై సీపీఐ నిరంతర పోరాటం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ తరపున ఎన్నో పోరాటాలు చేశామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం సీపీఐ ఆళ్లగడ్డ మండల మహాసభ, నంద్యాల జిల్లా మహాసభ, రాష్ట్ర మహాసభల నిర్వహణకై ఆళ్లగడ్డ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆళ్లగడ్డ నియోజకవర్గ పార్టీ కార్యదర్శి కె.భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, ఏఐఎస్ ఎఫ్ మాజీ నాయకులు పి.మురళీధర్, సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు ముఖ్యఅతి థిగా హాజరైనారు. ఈ సందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ సీపీఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంద ర్భంగా గ్రామ శాఖ నుంచి జాతీయ స్థాయి వరకు శత వార్షికోత్సవ సభలు, ర్యాలీలు నిర్వహించాలని అన్ని మండల శాఖ కార్యదర్శిలకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటినప్పటికీ ఇంకా గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలు, సెంటు వ్యవసాయ భూములేని వారు, స్మశాన స్థలాలు కూడా లేని గ్రామాలు ఇంకా ఉన్నాయన్నారు. ప్రభుత్వాలు మారుతున్న ప్రజల తలరాతలు మాత్రం మారడం లేదు.. సీపీఐ నిర్వహించే మండల, జిల్లామ హాసభలలో ప్రజల పక్షాన పోరాడడానికి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి ఉద్యమాలు నిర్వహించాలని అందుకు జులై 17వ తేదీన ఆళ్లగడ్డ మండల మహాసభ వేదిక కానున్నదని తెలిపారు. ఈ మండల మహాసభ విజయవంతం కోసం ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ప్రజలు, మేధావులు, మిత్రులు, శ్రేయోభి లాషులు ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు అందించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మంగళ వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రమణయ్య, బాల నరసింహుడు సీపీఐ మండల కార్యదర్శి పి బాల నరసింహుడు, సిరివెళ్ల యూత్ నాయకులు పెద్దిరెడ్డి నాగ నరసింహుడు, భోజనం రమణయ్య, నాగ నరసింహుడు, వెంకటేష్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: పొగాకున ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఎపి.రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని క్రైప, అప్పలాపురం, టంగుటూరు గ్రామాలలో పొగాకు రైతులతో ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.సుబ్బరాయుడు, బేతంచెర్ల రైతుసంఘం మండల కార్యదర్శి పి.రామ మోహన్ ఆధ్వర్యంలో పొగాకు రైతులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈనెల 24న నంద్యాల కలెక్టరేట్ ముందు పొగాకు రైతుల ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 24 వతేది నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పొగాకు కొనుగోలు కేంద్రంను ఏర్పాటు చేయాలని ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు .పొగాకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రైప రైతులు నజీర్ బాష, ఎస్.మద్దిలేటీ, కె.సంజన్న టి.గోపాల్, మద్దయ్య, కిట్టు, మత్తయ్య రామ సుబ్బారెడ్డి, కె.సుబ్బారెడ్డి కడియం సత్య రాజు, రంగా రెడ్డి కె.రమేష్, సుధాకర్ టంగుటూరు ఎస్. రంగారెడ్డి, శశిరుద్దిన్, సుందర్ రెడ్డి, సురేష్ రెడ్డి, బాణం సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సేవలో తెలంగాణ మంత్రి

విశాలాంధ్ర - శ్రీశైలం : శ్రీశైలం మహా క్షేత్రంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వాళ్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వీరికి ఆలయ రాజగోపురం వద్ద ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అమ్మవారి అలంకరణ మండపంలో ఆలయ అర్చక వేద పండితులు మంత్రిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందించారు.

నవోదయం అవగాహన సదస్సు

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపల్ సుంకన్న అధ్యక్షతన నవోదయం అనే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎక్సైజ్ సీఐ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, నాటు సారాకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వాటి ద్వారా దుష్పరిణామాలు చోటు చేసుకుంటాయని, డ్రగ్స్ లాంటి వాటిని సేవించడం ద్వారా శరీరంలో ముఖ్యమైన అవయాలు చెడిపోతాయని, నాటు సారా సేవించడంతో ఎంతమంది తమ విలువైన ప్రాణాలు కోల్పోయారని మద్యం మత్తులో వాహనాలు నడిపి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఆయన విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా తమ జీవితాలను కాపాడుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం మరియు ఎక్సైజ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - మిడుతూరు : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో దశరథ రామయ్య ప్రకటనలో సోమవారం తెలిపారు. మండలస్థాయి అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలతో హాజరు కావాలని సూచించారు. మండలంలోని జడ్పీటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని తెలిపారు.

ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : పట్టణ పరిధిలోని స్థానిక సీతారాముల దేవాలయం ప్రాంగణం నందు సోమవారం డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు మందుల సీతారామయ్య పేర్కొన్నారు. ముందుగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మందుల సీతారామయ్య మాట్లాడుతూ ముఖర్జీ 1951లో భారతీయ జనసంఘ్‌ని స్థాపించిన గొప్ప నాయకులని, ఒకే దేశం ఒకే రాజ్యాంగం అని నినదించిన జాతీయ నాయకులని, ఆర్టికల్ 370 రద్దు చేయాలనీ కాశ్మీర్‌లో పర్యటించి అరెస్ట్ కాబడి అక్కడే జైల్లో 1953 జూన్ 23 న తుది శ్వాస విడిచారని తెలిపారు. మండల బిజెపి నాయకులు మేడ. మల్లికార్జున, మిద్దె ఓబులేసు, పులి ఓబులేసులు పాల్గొన్నారు.

మిత్రునికి చేయూత

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : గత 38 సంవత్సరాల క్రితం ఆత్మకూరు గవర్నమెంట్ హై స్కూల్ నందు ఎస్ఎస్సి కలిసి చదివిన తోటి మిత్రుడు భాస్కర్‌కు ఉండటానికి సరియైన గూడు కూడా లేదని తెలుసుకొని మిత్రులందరూ సోమవారం ఆర్థిక సాయం అందించారు. ఆత్మకూరు టౌన్‌లోని ఎరుకలీ పేటలో ఒక మంచి ఇంటిని నిర్మించి ఇచ్చారు. తన మిత్రులు తనని ఇంకా గుర్తు ఉంచుకొని ఎప్పుడో 38 సంవత్సరాల క్రితం ఎస్ఎస్సి కలిసి చదివిన మిత్రులు నాకష్టాన్ని,బాధను తెలుసుకొని గొప్ప మనస్సుతో నాకు వుండడానికి ఒక ఇంటిని నిర్మించి ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. తన ఇంటి నిర్మాణానికి రూ.60 వేల సహాయం చేసిన ప్రతి ఒక్క మిత్రుడికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన నూర్ అహమ్మద్ (హెడ్ కానిస్టేబుల్), వలి భాష, రామ్మూర్తి, ఖాజామియ్య, చిట్యాల రమణ రెడ్డి,సోమశేఖర్, అష్రఫ్,సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

డీఐపీఆర్వోగా పురుషోత్తం..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారిగా (డీఐపిఆర్వో) సిహెచ్. పురుషోత్తం సోమవారం పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో డిపిఆర్ఓగా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సాధారణ బదలీపై నంద్యాల జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో డీఐపిఆర్వోగా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సలహాలు, సూచనలు పాటిస్తూ శాఖాపరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. కార్యాలయంలో అందరూ బాధ్యతాయుతంగా కలిసికట్టుగా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లా అభివృద్ధిలో తమవంతు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన డీఐపిఆర్వోకు అభినందనలు తెలియజేశారు.

సబ్సిడీతో సోయాబీన్ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - వెలుగోడు : సోయాబీన్ విత్తనాలు రైతులకు నూరు శాతం సబ్సిడీ తో ఇవ్వడం జరుగుతుందని వ్యవసాయ అధికారిని స్వాతి తెలిపారు. సోమవారం వేల్పనూరు గ్రామ నేషనల్ మిషన్ ఆన్ ఆయిల్ సీడ్స్ అండ్ ఎడిబుల్ ఆయిల్స్ స్కీం నందు వ్యాల్యూ చైన్ క్లస్టర్ ఎఫ్ పిఓ వేం పెంట వారిద్వారా సబ్సిడీలో సోయాబీన్ విత్తనము వేల్పనూరు, రేగడ గూడూరు గ్రామ రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ నూనె గింజల సాగు విస్తీర్ణము దిగుబడులను పెంచాలనే ఉద్దేశంతో రైతులకు సబ్సిడీ విత్తనాలను అందజేశారు. వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

అన్ని అనుమతులున్నాయ్

విశాలాంధ్ర-పాణ్యం : మండల కేంద్రమైన పాణ్యం గ్రామ సమీపంలో గల సర్వేనెంబర్ 1464/1 వ్యాపార నిమిత్తం నయారా పెట్రోల్ బంక్ నిర్మించుకోవడానికి అధికారికంగా అన్ని అనుమతులు తీసుకున్నామని, చుట్టుప్రక్కల రైతుల పొలాలకు దారి విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగజేయకుండా పెట్రోల్ బంక్ నిర్మాణం పనులు చేపడుతున్నామని నయారా పెట్రోల్ బంక్ యజమాని గౌరీనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాన పత్రికలో సోమవారం వచ్చిన కథనాలు అన్ని అవాస్తవమని, విషయాలు తెలుసుకొని పత్రికలో ప్రచురించాలని, మా ప్రతిష్టకు భంగం కలిగించడం సబబు కాదని హెచ్చరించారు. పొలాలకు రస్తా విషయంలో రైతులకు ఇబ్బందులు పెడుతున్నామని, పెట్రోల్ బంక్ నిర్మాణ పనులకు అనుమతులు లేవని కథనాలు వ్రాయడం మంచిది కాదన్నారు. దీనిపై లీగల్‌గా న్యాయ పోరాటం చేస్తామన్నారు. మేము రైతులకు ఇబ్బందులు కలగజేస్తున్నామని ఏ రైతులు ఫిర్యాదు చేయకపోయినా పనిగట్టుకుని మాపై కథనాలు రాయడం వెనుక ఆంతర్యం ఏమిటో చెప్పాలన్నారు. పెట్రోల్ బంక్ నిర్మాణానికి అధికారికంగా గ్రామపంచాయతీ తీర్మానం, కుడా కార్యాలయం నుండి అనుమతులు, నేషనల్ హైవే అథారిటీ వారి నుండి అనుమతులు తీసుకున్న తర్వాత పనులు మొదలు పెట్టామన్నారు.

పెట్రోల్ బంక్ నిర్మాణ పనులపై పరిశీలన..

ఆనందరావు పాణ్యం గ్రామపంచాయతీ కార్యదర్శి

నయారా పెట్రోల్ బంక్ నిర్మాణ పనులపై పత్రికలో వచ్చిన కథనం మేరకు అక్కడ జరుగుతున్న పను లను పరిశీలించడం జరిగిందని, యాజమా న్యంతో నిర్మాణ పనులు కావాల్సిన అనుమతులు ఉన్నాయా అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. పెట్రోల్ బంక్ నిర్మాణానికి వారిదగ్గర ఉన్న అన్ని ధ్రువీకరణ పత్రాలు తనకు ఇవ్వడం జరిగిందన్నారు.

గూడుకోసం పోరాటం ఆగదు

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు డిమాండ్

విశాలాంధ్ర-డోన్ : పేదప్రజలకు ఇంటి స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు అన్నారు. పట్టణంలోని శిగరమాను పేట శాఖ మహాసభలు శాఖ కార్యదర్శి అబ్బాస్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలో వచ్చినటువంటి బిజెపి ప్రభుత్వం దళితులకు, మైనార్టీలకు, మహిళలకు రక్షణ కరువైందని, దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కాపాడాలని, సీపీఐ అనేక ఉద్యమాలు చేస్తున్న పట్టించుకోకుండా నరేంద్ర మోడీ అమిత్‌షా రాక్షస పాలన పాలిస్తున్నాడన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన తర్వాత కూడా పేద ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వలేదని వారన్నారు. వైసీపీ పేదలకు ఉపయోగ పడే విధంగా పేదలకు ఇంటి స్థలాలు ఇంటి నిర్మాణాలు సక్రమంగా ఇవ్వలేదని, నేను అధికారంలోకి వస్తేపట్టణ ప్రాంతంలో రెండు సెంట్ల స్థలం, గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు స్థలాలు ఇంటి నిర్మాణం చేపడతామని గొప్ప వాగ్దానాలు చేసిన చంద్రబాబు నాయుడు సంవత్సరం కావస్తున్నా పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వలేదని వారు అగ్ర వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతంలో పంటలు పండగ పంట పండితే గిట్టుబాటు ధర లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. పి.సుంకయ్య మాట్లాడుతూ ఈనెల 30,31న సీపీఐ జిల్లా మాసభలు డోన్ పట్టణంలోని ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ మహాసభలో భవిష్యత్ కార్యచరణ రూపొందించి పేదల ప్రజల సమస్యల కోసం పేదల పక్షాన ముందుండి పరిష్కారమైనంతవరకు కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేస్తామన్నారు. డోన్ మునిసిపాలిటీ లో పట్టణ ప్రాంతంలో చాలా వార్డులలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలవలు, వీధిలైట్లు, స్మశానం వాటికలు కూడా సక్రమంగా లేవంటే ఈరోజు పాలకులు తలదించుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. పేద ప్రజలు అనేక పన్నులు కడుతు న్నారని పట్టణంలో మౌలిక సౌకర్యాలు సక్రమంగా లేవు అందు కోసమే పేదల పక్షాన మహాసభల సందర్భంగా పోరాటలకు సన్నద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చంద్రనాయక్, పెంచలయ్య సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ, మండల కార్యదర్శి నారాయణ, పట్టణ కార్యదర్శి మోట రాముడు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ప్రభాకర్, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు రణత్తు యాదవ్, మండల సహాయ కార్యదర్శి హుస్సేన్ పీరా,పట్టణ సహాయ కార్యదర్శి రామ్మోహన్, మహిళా సమైక్య అధ్యక్ష కార్యదర్శులు అమృత రెడ్డి, లక్ష్మీదేవి, అంగనవాడి యూనియన్ నాయకులు ఎస్తురమ్మ, దేవమణి, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి మనోజ్, ఏఐటీయూసీ నాయకులు సురేంద్ర, శాఖ సహాయ కార్యదర్శి వై శేఖర్,నజీరు,హసీనా తదితరులు పాల్గొన్నారు.

సర్వేల సిత్రాలు, చిన్న, సన్న కారు

రైతుల ఇక్కట్లు

- ▶▶ తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతుల పడిగాపులు
- ▶▶ మా పరిధిలో లేదని చేతులెత్తేసిన రెవిన్యూ సిబ్బంది
- ▶▶ లోపాలను సరిచేసి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - రుద్రవరం : ప్రభుత్వ అధికారులు గ్రామాలలో చేసిన తప్పుడు సర్వేల వల్ల అర్హత కలిగిన నిజమైన రైతులకు అన్యాయం జరిగి ప్రభుత్వం అందించే పథకాలకు అనర్హులుగా ఉంటూ రోజుల తరబడి తహసిల్దారు కార్యాలయం చుట్టూ అనర్హులుగా ఉన్న రైతులను రికార్డులలో నుండి తొలగించి అర్హులుగా రికార్డులలో నమోదు చేయాలని ప్రతిరోజు తిరుగుతూ పడిగాపులు కాస్తున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ , మండల శాఖ కార్యదర్శి బాల నరసింహుడు లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆయా గ్రామాలకు చెందిన రైతులతో కలిసి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రీ సర్వే జరిగిన ప్రతి గ్రామంలో చిన్న సన్నకారు రైతులుఅనేక సమస్యలుఎదుర్కొంటున్నార న్నారు.చనిపోయిన వ్యక్తి పేరు మీద 10, 20 ఎకరాల పొలం, 60 ఎకరాల పొలం, గ్రామంలో లేని వ్యక్తి కి 10 ఎకరాల పొలం ఇలా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఒక్కో గ్రామంలో పది నుంచి 20 వ్యక్తులకు ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందన్నారు. రెండు ఎకరాల భూమి ఉన్న చిన్న సన్నకారు రైతులకు వారి ఆధార్ లింకు పేరుతో జాయింట్ ఎల్పీఎమ్ ల పేరుతో పది ఎకరాలకు పైగా ఆన్లైన్ నమోదు చేయడం జరిగిందన్నారు. దీనివల్ల రైతులకు రావలసినటువంటి ప్రభుత్వ పథకాలు తల్లికి వందనం ,అన్నదాత సుఖీభవ ,సామాజిక పెన్షన్లు, రేషన్ కార్డులు లాంటివి కోల్పోతున్నారన్నారు. దీనిపై పలువురు రైతులు అర్హులుగా గుర్తించాలని తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ మొర పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తప్పుడు సర్వేలతో అర్హత కలిగి నిజమైన రైతులకు ప్రభుత్వ పథకాలు అందకుండా నష్టపోవడం జరుగుతుందన్నారు. నాగులవరం నరసింహుడు అనే వ్యక్తికి నాలుగు ఎకరాల భూమి ఉంటే ఆన్లైన్లో అతని పేరు మీద 60 ఎకరాలు నమోదు చేయబడింది పెద్ద కంబలూరు గ్రామానికి చెందిన చెందిన రాజుపాలెం నారాయణకు రెండు ఎకరాల భూమి ఉంటే ఏడు ఎకరాలు అతని పేరున నమోదు కావడం జరిగిందన్నారు. అదే గ్రామానికి చెందిన దొర్నిపాడు నాగేంద్రకు మూడు ఎకరాల పొలం ఉంటే అతనికి 22 ఎకరాలు ఆన్లైన్ చేయడం జరిగిందన్నారు. ఇలాంటి తప్పుడు సర్వేల వల్ల రైతులు ,ప్రజలు ప్రభుత్వం అందించే పథకాలను పొందలేకపోతున్నారు. ప్రభుత్వం విచారించి తప్పుడు రికార్డులలో నమోదైన చిన్న సన్నకారు రైతులను ఆదుకునే విధంగా అర్హులుగా గుర్తించేలాగా ప్రభుత్వం ఒక ప్రత్యేక యాప్ ను ప్రవేశపెట్టి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. వీరి వెంట ఆ గ్రామాలకు చెందిన పలువురు రైతులు ఉన్నారు.

ప్రహరీ పునర్నిర్మాణం చేపట్టాలి

విశాలాంధ్ర-డోన్ : పట్టణములో క్రిస్టియన్ సమాధుల తోటలో ప్రహరీ గోడ కూలింది. ప్రహరీ గోడ పునర్నిర్మాణం కొరకు సోమవారం డోన్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రాజేష్, కమిషనర్ ప్రసాద్ గౌడ్‌లను వార్డు కౌన్సిలర్లు పి.సుంకయ్య, నాగేంద్రలు కలిశారు. పునర్నిర్మాణం చేయాలని కోరారు. స్పందించిన వారు త్వరలోనే కూలిన గోడకు వెంటనే పునర్నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఆదాం, జైపాల్, రత్నాలుబాబు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాల (మెయిన్) ప్రధానోపాధ్యా యులుగా పనిచేస్తూ పదోన్నతితో కొలిమిగుండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా బదిలీ అయిన జయరామి రెడ్డిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. సోమవారం పాఠశాల నందు ప్రధానోపా ధ్యాయులు ఆదిశేషయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు జయరామిరెడ్డిని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.ఆయన విద్యార్థులకు అంది ంచిన విద్య బోధన సేవలను కొనియాడారు. విద్యార్థులను విద్య బోధనతో పాటు క్రమశిక్షణగా తీర్చిదిద్ది అందించి అందరి మన్ననలు పొం దాలని కోరారు. ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు ఉపాధ్యాయినీయిలు శశికళ, శ్రీలత, అహల్యదేవి, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీకి సన్నద్ధం

విశాలాంధ్ర - చాగలమర్రి : ఈ నెల 25నుండి జరగనున్న 19వ విడత సామాజిక తనిఖీకి చాగలమర్రి మండల ఉపాధి సిబ్బంది సన్నద్ధమవుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.10.52 కోట్ల పనులు జరిగాయి. ఈ నిధులు దాదాపు 11వందల పనులకు నిధులు వెచ్చించారు. ఈ పనులకు సంబంధించిన సామాజిక తనిఖీ ఈ నెల 25నుండి జరగనుంది. అందుకు సంబంధించిన రికార్డులను సిద్ధం చేసే పనుల్లో ఉపాధి సిబ్బంది నిమగ్నమయ్యారు.

నేటి నుండి మహిళా సర్పంచ్‌లకు శిక్షణ

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : నేటి నుండి మహిళా సర్పంచ్‌లకు నంద్యాల పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మూడు రోజులపాటు శిక్షణ నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి సుగుణ శ్రీ సోమవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, జిల్లా స్థాయి అధికారుల సహకారంతో శిక్షణ ఉంటుందన్నారు. ముఖ్యంగా నంద్యాల మండలంలోని భీమవరం, బిల్లాలాపురం, చాబోలు, కానాల, పాండురంగాపురం అలాగే రాయమాల్పురం, గుంతనాల గ్రామాలకు ఎన్నికైన మహిళ సర్పంచ్‌లకు శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ఆయా గ్రామాలలో ప్రధానంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, అలాగే వీధిలైట్లు వివిధ సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. గ్రామాలు అభివృద్ధి పథంలో నడిపించిందికే శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని సుగుణ శ్రీ తెలిపారు.

ఆళ్లగడ్డ శివారులో బియ్యం లోడ్ లారీ బోల్తా

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణ శివార్ల లోని కాసింతల బైపాస్ రోడ్డు సమీపంలో బియ్యం ప్యాకెట్ల లోడుతో వెళ్తున్న లారీ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఇందుకు సంబంధించిన వివరాలకు వెళితే సోమవారం ఉదయం నెల్లూరు నుండి కర్నూల్ వైపు వెళ్తున్న లారీ ఆళ్లగడ్డ సమీపంలోని కాచింతల బైపాస్ రోడ్డు వద్ద కుక్క అడ్డుగా రావటంతో డ్రైవర్ దాన్ని తప్పించబోగా ఒక్కసారిగా లారీ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో లారీలోని సన్న బియ్యం ప్యాకెట్లు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

మరిన్ని వార్తలు E-PAPERలో

సమస్యలు పరిష్కరించపోతే ఉద్యమమే

విశాలాంధ్ర-డోన్ : డోన్ పట్టణం 16వ వార్డులో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, వైయస్ నగర్, శ్రీరామ్ నగర్,ఆటోనగర్, సుజాతమ్మ నగర్ పలు శివారు ప్రాంతాల్లో సిసి రోడ్లు కాలువలు వీధిలైట్లు సమస్యల పరిష్కరించాలని సీపీఐ 16వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పి.సుంకయ్య, పట్టణ కార్యదర్శి మోట రాముడు, సహాయ కార్యదర్శి రామ్మోహన్, జిల్లా సభ్యులు కే ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మనోజ్‌లు డోన్ మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం ఇవ్వడం అందజేశారు. ఈ సందర్భంగా సుంకయ్య, రాముడు మాట్లాడుతూ 16వ వార్డు శిగరమాను పేటలో గుత్తి రోడ్డు మసీదు దగ్గర నుండి భగత్ సింగ్ విగ్రహం వరకు మెయిన్ రోడ్ సైడ్ పెద్ద కాలువ వెంటనే నిర్మాణం చేయాలన్నారు. క్రిస్టియన్ సమాధుల సైడ్ వాల్ ఇటీవల కురిసిన భారీ వర్షం వలన వాల్ కృంగిపోయిందని, దానిని పునర్ నిర్మించాలని కోరారు. త్రివర్ణ కాలనీ హెూసన్న మందిర్, కాలనీ మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న సర్వోత్తమ రెడ్డి నగర్ కాలువలు వీధిలైట్లు ఏర్పాటు చేయాలన్నారు. వైయస్ నగర్, ఆటోనగర్, శ్రీరామనగరు, సుజాతమ్మ నగర్ పట్టణంలో శివారు ప్రాంతాలైన అన్ని ప్రాంతాల్లో కాలువలో వీధిలైట్లు, సిసి రోడ్లు ఏర్పాటు చేసి డస్ట్ బిల్లులు పెట్టిన ప్రాంతం మురుగునీరు నిలుచున్న ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని,దోమల నివారణకు పొగ ఫాగింగ్ చేయాలన్నారు.వీధి కుక్కలు విపరీతమైన సంఖ్య పెరిగిందని,అవి ప్రజలను రోడ్లమీద కరవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కుక్కలను తరలించాలని కోరారు. పట్టణంలో హెూటల్స్, సినిమా థియేటర్లు, హాస్పిటల్స్, ప్రైవేటు కాలేజీలు స్కూలు వర్షాకాలం కనుక శుభ్రంగా ఉంచేందుకు తగు సూచనలు చేస్తూ పర్యవేక్షణ చేయాలన్నారు. ఇంజనీరింగ్ విభాగం కార్మికులు అనేక రోజుల నుండి సమస్యలు పరిష్కరించాలని నిరసన దీక్ష చేస్తున్నారని వారికి వేతనాలు పెంచి తక్షణమే కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పై సమస్యల పరిష్కారం కోసం సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి : బీసీ

విశాలాంధ్ర - బనగానపల్లె : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందించాలని పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె నెహ్రూ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, నెహ్రూ సీబీఎస్ఈ హై స్కూల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఒలంపిక్ డే ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుంచి పట్టణంలో నెహ్రూ స్కూల్ విద్యార్థులు ఒలంపిక్ డే రన్ ర్యాలీని నిర్వహించారు. ముందుగా బిసి రాజారెడ్డి, నెహ్రూ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కోడూరు రవితేజా రెడ్డిలు ఒలంపిక్ టార్చ్ వెలిగించి ఒలంపిక్ డే రన్ ర్యాలీని ప్రారంభించారు. వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలే సీపీఐ అజెండా

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : దేశంలో వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ ప్రజా పోరాటాల అజెండగా ముందుకు వెళుతుందని అధికారం ఉన్న లేకున్నా ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ఎర్ర జెండా ఉంటుందని సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు అన్నారు. సోమవారం చాబోలు గ్రామ శాఖ మహాసభ నాగన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఎర్రజెండా చేతబట్టి పాలక ప్రభుత్వాలకు అధికారులకు ఎదు రుండి నిలిచి సమస్య పరిష్కారం కోసం కృషి చేసిందన్నారు. చాబోలు గ్రామస్తులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ పనులలో బ్లాస్టింగ్ ల్లో ఇల్లు దెబ్బతింటే వారి పక్షాన నిలబడి వారికి నష్టపరిహారం ఇచ్చిన చరిత్ర సిపిఐ అన్నారు. తక్షణమే చాబోలు గ్రామ ప్రజలకు జూపాడు బంగ్లా గ్రామంలో ప్రతి కుటుంబానికి మూడు సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సీపీఐ శాఖ నూతన కార్యదర్శిగా నాగన్న సహాయ కార్యదర్శిగా రమణాలను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు శీను,మక్బూల్ బాష, వెంకటరమణ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని నలకదొడ్డి సీపీఐ శాఖా మహాసభ శాఖ కార్యదర్శి భక్షాల ఈరన్న అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా పార్టీ పతాకాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి నాయకులు ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వస్తే అర్హులం దరికి ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయినా ఇళ్ల స్థలాల ప్రస్తావనే లేదన్నారు. అర్హులైన నిరుపేదలకు గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలన్నారు. రైతులు పంటలు సాగు చేసుకునేందుకు అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాలలో తక్షణమే రూ.20 వేలలు జమ చేయాలన్నారు. గ్రామాలలో పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలు చేపట్టేది సీపీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కారుమంచి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు తిమ్మయ్య, కారన్న, పెద్ద ఈరన్న, నాయకులు లక్ష్మన్న, జగదీష్, మస్తాన్, ఏంగిల్స్, ఉరుకుందు, జోహారాపురం కాశి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి : జేసీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పీజీఆర్ఎస్ లో వచ్చిన ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్ సునయన ఆడిటో రియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరిం చారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాలపై అధికారు లతో సమీక్షించారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువు లోగా పరిష్కరిం చాలని బియాండ్ ఎస్ఏ ల్‌ఏ వెళ్లకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఇంచార్జీ డీఆర్ఓ వెంక టేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ జోసెఫ్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పత్తికొండ: సెయింట్ జోసెఫ్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెయింట్ జోసెఫ్ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా విద్యార్థులను ముందుగా ఫస్ట్ టర్మ్ స్కూల్ ఫీజు చెల్లించిన తర్వాతే పుస్తకాలు కొనుగోలు చేయాలని నిబంధన లు పెట్టి విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాలలో జరుగుతున్న సమస్యను మండల విద్యాధికారుల దృష్టికి తీసుకువెళ్లగా ఏమాత్రం పట్టించుకోకుండా సాకులు చెబుతున్నారని, జిల్లా అధికారులు స్పందించి ఎంఈఓ లపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగుల బదిలీలపై అడిషనల్ కమిషనర్‌కు వినతి

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : గ్రామ, వార్డు సచివాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు సొంత మండలాలు, వార్డు నుంచి వార్డుకు బదిలీలు చేసే విధంగా చొరవ తీసుకోవాలని కోరుతూ సోమవారం కర్నూలు నగరపాలక సంస్థ సచివాలయం ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ సెల్‌లో అడిషనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రమోషన్ చానల్స్, రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాతే గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగుల బదిలీలు చేపట్టాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జిల్లా మహా సభలు జయప్రదం చేయండి- సీపీఐ

విశాలాంధ్ర - నందవరం: జూలై 28, 29 తేదీల్లో జరిగే జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వంపన్న గౌడ్ అన్నారు. సోమవారం నాగలదిన్నె గ్రామంలో సీపీఐ గ్రామ శాఖ మహాసభ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి, నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ కార్యదర్శిగా అబ్దుల్ కపూర్‌తో పాటు పదిమందిని ఎన్నుకున్నారు. ఆయన మాట్లా డుతూ ఈ నెల 29న ఎమ్మిగనూరు పట్టణంలో సీపీఐ నియోజకవర్గ మహాసభ ఘనంగా నిర్వహిస్తున్నామని, ఆ సభకు ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గిడ్డయ్య, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు మన్సూర్, సోహెల్, నజీర్ తిప్పన్న, తాతారావు, భీమన్న, తిమ్మయ్య, జబ్బర్ పాల్గొన్నారు.

మంచినీటి పరిష్కారానికి కృషి చేస్తాం

విశాలాంధ్ర-హొళగుంద: హొళగుంద గ్రామ ప్రజలకు మంచినీటి పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ చలువది రంగమ్మ అన్నారు. స్థానిక ఫిల్టర్ బెడ్ నుండి జిన్నప్పకొండ వద్ద ఉన్న జీఎస్ఎల్ఆర్ ట్యాంకు వరకు కొత్తగా మంచినీటి పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. సర్పంచ్ చలువాది రంగమ్మ మాట్లాడుతూ సింగల్ పైప్ లైన్ వల్ల ప్రజలకు తాగునీరు అందించడానికి కష్టంగా ఉందన్నారు. డబల్ పైప్ లైన్ ద్వార జీఎస్ఎల్ఆర్ ట్యాంకు ఫిల్టర్ బెడ్ నుండి నీటిని సర్వ రోజు చూస్తే ప్రజలకు సక్రమంగా నీరు అందించడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు నంబర్లు, గ్రామ కార్యదర్శిసహకారంతో కొత్త మంచినీటి పైప్లైన్ పనులను ప్రారంభించామని ఇందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజశేఖర్ గౌడ, వైసీపీ నాయకుడు పంపా తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోసిగి ఎక్సైజ్ శాఖ సీఐ భార్గవ్ రెడ్డి సూచించారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల అనేక అనర్థాలకు దారి తీస్తుందన్నారు. మాదక ద్రవ్యాలను తీసుకుని పట్టుబడితే జీవితం నాశనమవ్వడంతో పాటు శిక్షలు సైతం పడతాయని వెల్లడించారు.

డిప్యూటీ తహసీల్దారుగా రాజేష్ బాధ్యతలు

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: డిప్యూటీ తహసీల్దార్‌గా రాజేష్ బాధ్యతలు చేపట్టినట్టు తహసీల్దారు ప్రకాష్ బాబు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిష్ణగిరిలో పనిచేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీ రాజ్ కర్నూలుకి బదిలీ అయ్యారని, ఆయన స్థానంలో ఓర్వకల్లులో డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తున్న రాజేష్‌ను క్రిష్ణగిరికి బదిలీ చేశారని తెలిపారు. గతంలో ఇక్కడ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌కు సన్మానం : డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తూ లక్ష్మీ రాజును కర్నూలుకు బదిలీపై వెళ్తున్న ఆయనకు తహసీల్దార్ ప్రకాష్ బాబు సిబ్బంది ఘనంగా సన్మా నించారు. సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి వీఆర్వో అయ్యన్న, నారాయణ, ప్రహల్లాద, వెంకటేశ్వర్లు, గిడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ టెక్నాలజీపై ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమాలు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: కర్నూలులోని క్లస్టర్ విశ్వవిద్యాలయం సోమవారం నుండి ఈ నెల 29 వరకు ట్రిబుల్ ఐటీడిమ్ కర్నూలులో క్లస్టర్ విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులకు డ్రోన్ టెక్నాలజీపై నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని భారత ప్రభుత్వంలోని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖస్పాన్సర్ చేసింది. ఎన్ఐటీ వరంగల్ ఈ అండ్ ఐసీటీ అకాడమీ మంజూరు చేసింది. క్లస్టర్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమానికి పోషకుడిగా హాజరయ్యారు. డ్రోన్ హబ్ త్వరలో కర్నూలులో పనిచేయబోతున్నందున, విద్యార్థులను ఉద్యోగానికి సిద్ధం చేయడానికి ఈ కొత్త టెక్నాలజీని నేర్చుకునే అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధ్యాపక సభ్యులను ప్రోత్సహించారు.

విద్యార్థి బస్సు సర్వీసును పున ప్రారంభించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: విద్యార్థి బస్సు సర్వీసును పున ప్రారంభించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్‌లు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో ఇంచార్జీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కైరుప్పల, బిల్లేకల్, జూటూరు, చిన్న హుల్తి మీదుగా పత్తికొండకు నడిపే విద్యార్థి బస్సు సర్వీసును తక్షణమే పున ప్రారంభించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి బస్సు సర్వీసును నిలిపివేయడం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి నజీర్, నాయకులు మోహన్, ఈరన్న, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలుకుతున్న అధికారులు

విశాలాంధ్ర - మంత్రాలయం: విద్య హక్కు చట్టాన్ని కాలరాస్తూ పాఠశాలలో పుస్తకాలను వారి సొంత భవనాలలో అధిక రేట్లకు అమ్మి సొమ్ము చేసుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్ కోరారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా థామస్ మాట్లాడుతూ మండలంలో అనేక పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ, జీవో నెంబర్ మండలంలో నేటికి కొన్ని పాఠశాలలకు సొంతభవనాలు లేవని, కాంపౌండ్, గ్రౌండ్స్ తదితర మౌలిక సదూపాయాలు లేకపోయినప్పటికీ అధికారులు ప్రభుత్వ అనుమతులు ఎలా ఇస్తున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మండల తహసీల్దార్ రమాదేవికి వినతిపత్రం సమర్పించారు. మండల నాయకులు అరుణ, ఆచారి, దివాకర్ బాష, వీరేష్, మోహన్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి అమలు చేయాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - ఆస్పరి : కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా నిరుద్యోగ యువతకు ఇస్తామన్న నిరుద్యోగ భృతిని తక్షణమే అమలు చేయాలని ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మన్న, రమేష్‌లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏఐవైఎఫ్ నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన నిరుద్యోగ భృతి లేదని మండిపడ్డారు. నిరుద్యోగ ఆంధ్రప్రదేశ్‌గా మారకముందే నిరుద్యోగులకు ఉద్యోగమైన కల్పించాలన్నారు. లేదంటే నిరుద్యోగ భృతి నైనా ఇవ్వాలని, అది కూడా ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని ఇందుకోసం నిరుద్యోగులను సమీకరించి దశలవారీగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు ఉరుకుందప్ప, ఏఐవైఎఫ్ నాయకులు వీరంజిని, రంగ స్వామి, సురేష్, శేఖర్ పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: ప్రజా ఫిర్యాదులు దృష్టికి రాగానే వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవీ కృష్ణ అధికారులకు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 29 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓ జునైద్, ఎంఈ లీల ప్రసాద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ టైప్ రైటింగ్ దినోత్సవం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: నగరంలోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో సోమవారం నాడు ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో నేషనల్ టైప్ రైటింగ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం జూన్ 23న ప్రపంచ వ్యాప్తంగా టైప్ రైటర్ దినోత్సవం నిర్వహిస్తారని, టైప్ రైటింగ్ అనేది కమ్యూనికేషన్ పంపడానికి, స్వీకరిచడానికి సాధనంగా ఉపయోగపడుతుందని, నేరుగా కాగితంపై టైప్ చేయడానికి అనుమతించే యాంత్రిక పరికరమైన టైప్ రైటర్, రచనా ప్రపంచంలో విప్లవాత్మకమైన మార్పులకు కారణమైందన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నిరుద్యోగ భృతి రూ.3వేలు వెంటనే అమలు చేయాలని వైసీపీ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ డిమాండ్ చేశారు. సోమవారం వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట యువత పోరు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు వై.శివారెడ్డి నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా బుట్టా ప్రతుల్ మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తోంది. ముఖ్యంగా నిరుద్యోగ యువతను అనాదరిస్తోంది. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినప్పటికీ నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇప్పటివరకు అమలుకాలేదు. ఏడాది కాలమైనా ఉద్యోగాల కల్పన జరగకపోవడమే కాదు, ఉన్న కొద్దిమంది ఉద్యోగులకూ భద్రత లేకుండా పోతోందన్నారు. ప్రస్తుతం నిరుద్యోగ యువత తీవ్ర ఆందోళనలో ఉందని, ప్రభుత్వ నిర్లక్ష్యంపై యువజన విభాగం ఉద్యమాలు పెంచాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శులు బసిన చంద్రశేఖర్, ధరణి, కర్నూలు జిల్లాకు చెందిన వివిధ నియోజకవర్గాల యువజన విభాగ అధ్యక్షులు నజీర్, దుర్గ ప్రసాద్, బాలు, వెంకటేష్, అశోక్ రెడ్డి, అశోక్ నాయుడు, రాజశేఖర్ రెడ్డి, ఎమ్మిగనూరు నియోజకవర్గ యువ నాయకులు బోయ రాజు, బి.బసిరెడ్డి, జహంగీర్, సూర్య ప్రకాష్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, చిన్న రాముడు, కుమార్, ప్రకాష్, నరసప్ప, సోమశేఖర్, నరేష్, సోహెల్, రామయ్య, శివ, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

రెండోసారి పట్టణ కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర -ఆదోని : ఆదోని సీపీఐ పట్టణ కార్యదర్శిగా వీరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 20వ పట్టణ మహాసభల్లో సోమవారం పట్టణ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు చేస్తామని, సీపీఐను బలోపేతం చేసి ప్రజా సమస్యలతో పాటు కార్మిక సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు.

సీపీఐ పట్టణ కార్యదర్శి వీరేష్ ప్రస్థానం: 1990లో ఏఐవైఎఫ్‌లో గాంధీనగర్ శాఖ అధ్యక్షులుగా ఎన్నికై, 1995లో స్థానిక సంస్థల్లో సీపీఐ తరఫున కౌన్సిలర్‌గా పోటీ చేసి రెండో స్థానం సాధించారు. 1996లో ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శిగా ఎన్నికై, 1998లో ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శిగా ఎనలేని సేవలు అందించారు. 2005లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ కౌన్సిలర్‌గా గెలుపొంది 2005-10 వరకు వార్డు అభివృద్ధికి పాటుపడ్డారు. 2011లో సీపీఐ పట్టణ కార్యదర్శిగా మొదటిసారి ఎన్నికై, 2022లో డీహెచ్‌పీఎస్ నియోజకవర్గ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 2025లో రెండోసారి సీపీఐ పట్టణ కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల వార్డు ప్రజలు, పట్టణ ప్రముఖులు, శ్రేయోభిలాషులు, పార్టీ సీనియర్ నాయకులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

సర్వేయర్‌ల సమస్యల పరిష్కారానికి వినతి

విశాలాంధ్ర -దేవనకొండ: మండలంలోని సర్వేయర్లు తమ సుదీర్ఘ కాలపు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం మండల తహసీల్దార్ రామాంజినేయులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి సర్వేయర్‌కు పదోన్నతులు లభించే విధంగా సర్వీస్ రూల్స్‌లో తగిన మార్పులు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా హేతుబద్ధీకరణ ప్రక్రియలో భాగంగా ప్రస్తుతం మిగిలి ఉన్న సిబ్బంది సంఖ్య 4722 మంది సర్వేయర్లు ఉన్నారని తెలియపరుస్తూ, వీరి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని సమగ్ర నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించాలని కోరారు. తమ న్యాయమైన హక్కుల సాధనకై రాష్ట్రస్థాయిలో పోరాటానికి సిద్ధమవుతున్నామని, ఈ నెల 25న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సమైక్యంగా దీక్షలు చేపట్టనున్నట్లు వారు ప్రకటించారు. సర్వేయర్ల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలంటూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్ల సంఘం మండలం ప్రెసిడెంట్ జె.షఫీవుల్ల, జనరల్ సెక్రెటరీ ఆర్ రాజశేఖర్, గ్రామ సర్వేయర్లు, ఈశ్వర్, ఐశ్వర్య,పద్మా, శారదా తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి : సీపీఐ

విశాలాంధ్ర - ఆదోని : ఎన్నికల ముందు తనను గెలిపిస్తే ఆదోని అభివృద్ధికి రూ.500 కోట్ల నిధులు తీసుకొస్తామని చెప్పి ఏడాది పాలన పూర్తయినప్పటికి ఎలాంటి అభివృద్ధికి ఆదోని నియోజకవర్గం నోచుకోకపోవడం సిగ్గుచేటని, ఎమ్మెల్యే పార్థసారథి ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ఆదోని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు డిమాండ్ చేశారు. మండల, పట్టణ సీపీఐ 20 మహాసభల్లో భాగంగా సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన పట్టణ, మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదోని సీపీఐ పట్టణ కార్యదర్శిగా వీరేష్, సహాయ కార్యదర్శులుగా లక్ష్మీనారాయణ, గంగన్న, రమేష్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అజయ్ బాబు మాట్లాడుతూ పట్టణ ప్రజల దాహార్తి తీర్చే బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ దెబ్బ తినడంతో పూర్తిస్థాయి నీటిమట్టం నింప లేని స్థితిలో ఉందని, వెంటనే ప్రత్యేక నిధులతో ఎస్ఎస్ ట్యాంక్ శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారంలో భాగంగా బైపాస్ పనులు ఇంకా పూర్తి కాలేదని, పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై, నియోజకవర్గ అభివృద్ధికై సీపీఐ నిరంతర పోరాటాలు చేస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు లక్ష్మి రెడ్డి, బసాపురం గోపాల్, మండల కార్యదర్శి కల్లుబావి రాజు, సిపిఐ నాయకులు షేక్షావలి, ఓబీ నాగరాజు, సుదర్శన్, విజయ్, అంజిత్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ నాయకుడు దస్తగిరి పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్‌లకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని, ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయాలని, వేతనాలు పెంచాలని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షురాలు నిర్మల కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రేణుక అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి పి.నిర్మల, సీఐటీయ జిల్లా అధ్యక్షులువీఎస్ రాధాక్రిష్ణ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం గత ప్రభు త్వ హయంలో 42 రోజులు సమ్మె సమ్మె చేసి సాధించుకున్న వాటిని అమలు చేయడంలో పూ ర్తిగా విఫలమైందన్నారు. అంగన్‌వాడీలు చేస్తున్న పోరాటాలకు మద్దతుగా వచ్చి అనేక రకాల వాగ్దానాలు చేయడం జరిగిందన్నారు. తీరా అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయి, సంబరాలు చేసు కోవడంలో నిమగ్నమయ్యారన్నారు తప్ప అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కనీస శ్రద్ధ కనపరచడం లేదన్నారు. రాజ కీయ వేధింపులు, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ న్యూ సిటీ కార్యదర్శి సీహెచ్ సాయి బాబా, ఓల్డ్ సిటీ కార్యదర్శి విజయ్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి గురు శేఖర్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు గోవర్ధనమ్మ, వరలక్ష్మి, బాల దరగమ్మ, పద్మ, వరలక్ష్మి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేకుండా నిర్వహిస్తున్న గ్లోబల్ జీనియస్ స్కూల్‌ను సీజ్ చేయాలి

విశాలాంధ్ర -దేవనకొండ : మండల కేంద్రంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్న గ్లోబల్ జీనియస్ స్కూల్‌ను తక్షణమే సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణంలో ఆందోళన నిర్వహించి, అనంతరం ఎంఈఓ తిమ్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న గ్లోబల్ జీనియస్ పాఠశాల ఎలాంటి ప్రభుత్వ అనుమతులు పొందకుండా నడుస్తుందని ఆరోపించారు. రంగురంగుల కరపత్రాలు, పెద్ద పెద్ద ఫ్లెక్సీలతో ప్రచార ఆర్భాటాలు చేసి, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆ మాటలు చెప్పి, ఇతర పెద్ద పెద్ద నగరాల నుంచి అనుభవజ్ఞుల చేత ఇద్దరు బోధిస్తున్నామని తల్లిదండ్రులకు ఎరవేసి, అడ్మిషన్లు దండుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మౌలిక సదుపాయాలు లేకుండా, రేకుల షెడ్లలో తరగతులు నిర్వహిస్తూ, పెట్రోల్ బంక్ కు కూత వేటు దూరంలోనే పాఠశాల నిర్మాణం చేపట్టి, విద్యార్థులను మరింత ప్రమాదంలోకి నెట్టే ప్రయత్నాలు యాజమాన్యం చేస్తుందని ధ్వజమెత్తారు. బెంగళూరు బేస్ స్కూల్ సిస్టమని, ఎలాంటి అర్హతలేని టీచర్ల నియమించుకుంటూ ఇన్‌స్పైరింగ్ ఫ్యాకల్టీ, క్వాలిటీ ఎడ్యుకేషన్, అడ్వాన్స్ ప్లే మెథడ్స్ టీచింగ్ అంటూ అనేకంగా అసత్య ప్రచారాలను చేసి, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. మండలంలో ప్రైవేట్ పాఠశాలలో అనేకంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారని, కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా పాఠశాలలో నడుపుతున్నారని అన్నారు. అక్కబోనాలు లేకుండా రేకుల చెల్లెలు తరగతులు నిర్వహిస్తున్నారని, రవాణా బస్సులు, ఇతర వాహనాలకు ఎలాంటి ఫిట్నెస్ లేకుండా వందలాది మంది విద్యార్థులను తిప్పుతున్నారని అన్నారు. ఫైర్ అనుమతులు లేకుండా చాలా ప్రైవేట్ విద్యా సంస్థలు నడుస్తున్నాయన్నారు. తక్షణమే జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు స్పందించి అలాంటి విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మధు, నాయకులు రవి, జగన్, మబు,విష్ణు, భాస్కర్, మను, అఖిల్,రాజు తదతరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ పోరాటానికి స్పందించిన ఎంఈఓ : గ్లోబల్ జీనియస్ పాఠశాల ముందు ఏఐఎస్ఎఫ్ చేసిన ఆందోళనకు ఎంఈఓ తిమ్మారెడ్డి స్పందించారు. పాఠశాలకు, నోటీసులు జారీచేసి, పాఠశాలకు అతికించారు. మండల చుట్టుపక్కల గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ పాఠశాలలో చేర్పొద్దని తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 24, జూన్ 2025

లోక కళ్యాణార్థం పంచ మఠాల్లో పూజలు

విశాలాంధ్ర - శ్రీశైలం : లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ పంచ మఠాలలో సోమవారం ఉదయం విశేష పూజలు అభిషేకాలు పుష్పార్చనలు అర్చక స్వాములు సాంప్రదాయబద్ధంగా గంటా మఠం ఆ తరువాత వరుసగా ఉన్న భీమశంకర మఠం విభూతి మఠం రుద్రాక్ష మఠం సారంగధర మఠాలలో చోడశోపచార పూజలు నిర్వహించారు. ఈ పూజలను ప్రతి సోమవారం నిర్వహించనున్నట్లు కార్యనిర్వ హణాధికారి ఎం.శ్రీనివాసరావు తెలిపాడు. సాహిత్యం పరంగా చరిత్రపరంగా ఈ మతాలు ఎంతో ప్రసిద్ధి పొందాయి ఈ మటలు ధ్యానానికి పారాయణాలకు అనువైన స్థలాలుగా పేర్కొన్నారు. అందుచేత ప్రతి సోమవారం పంచ మతాలలో దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడంతో పాటు లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ అర్చక స్వాములు సంకల్పం పట్టించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా దేశంలోనే ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సకాలంలో తగినంత వర్షాలు పడి పంటలు బాగా ఉండాలని అర్చక స్వాములుసంకల్పం పట్టించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి దంపతులు ఆలయ అధికారులు అర్చక వేద పండితులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం నయవంచనపై యువత పోరు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతను నయవంచన చేసిందని, ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని, నిరుద్యోగ యువతకు ప్రతి నెల నిరుద్యోగ భృతిగా రూ.3వేలు, ఖాళీగా ఉన్న 20లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నంద్యాలలో వైసీపీ యువజన, విద్యార్థి విభాగం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఉదయా నంద రెసిడెన్సి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మాజీ ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణంలోని డా.వైఎస్సార్ సెంటినరీ హాల్ నందు సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాధుల పరిష్కార వేదికలో డీఆర్ ఓ రామునాయక్‌కు యువజన విభాగం నేతలు, మహిళా నేతలు, విద్యార్థి విభాగం నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ యువజన విభాగం అధ్యక్షుడు గద్దం నాగేశ్వరరెడ్డి, వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సురేష్ యాదవ్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాధురి గౌడ్, రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు శ్వేతారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డా.దాల్మిల్ అమీర్ బాష, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సూర్యనారాయణ రెడ్డి, మాజీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు పీపీ మధుసూధన్ రెడ్డి, నంద్యాల జిల్లా సెక్రెటరీ సుమంత్ కుమార్ రెడ్డి, ఎంపీపీ సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, మాజీనీటి సంఘం అధ్యక్షుడు శ్రీరాములు, వైసీపీ రైతు విభాగం అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, జిల్లా మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, తదితర నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం అయ్యిందని, అయినా నాడు యువగళం పాదయాత్రలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనయుడు మంత్రి నారా లోకేష్ నిరుద్యోగ యువతకు ప్రతి నెల 3వేల నిరుద్యోగ బృతి ఇస్తానని, రాష్ట్రంలో రూ.20లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఇచ్చిన హామీలను నేటికి అమలు చేయలేద న్నారు. యువతను నయవంచన చేసిన కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా యువతకు నిరుద్యోగ బృతి అలాగే ఉద్యోగాలను భర్తీ చేయాలని, విద్యార్థులకు బకాయిపడ్డ ఫీజు రీయింబర్స్మెంట్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

రోడ్డు భద్రతలను పాటించాలి

విశాలాంధ్ర - పాములపాడు : ప్రతి వాహన దారుడు రోడ్డు భద్రతల పాటించాలని స్థానిక ఎస్సై సురేష్ బాబు తెలిపారు. మండల కేంద్ర సమీపంలో ఎస్సై సురేష్ బాబు తన సిబ్బందితో కేజీ రోడ్డుపై సోమవారం వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతలను పాటించాలని లైసెన్సులు కలిగి ఉండాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు ఉండాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా వాడాలని తెలిపారు. వాహ నాలు తనిఖీలో 11 వాహనాలను సరైన పత్రాలు లేకపోవడంతో వారికి జరిమానంగా విధించి 2180 రూపాయలు వసూలు చేసి వారికి రసీదులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.50వేలు విరాళం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని బందర్లపల్లి గ్రామ సమీపంలో వెలసిన ప్రాచిన శైవ క్షేత్రం శ్రీ నేలబిలం మల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి నిర్మాణాలకు దాతలు సోమవారం విరాళాన్ని అందించారు. మదనంతపురం గ్రామానికి చెందినఅంబటి రాజశేఖర్ రెడ్డి, రత్నమ్మ దంపతులు వారి కుమార్తె రేవతి, మనవరాలు కాత్యాయినిలు కలిసి రూ.50 వేలను స్వామి వారి సన్నిధిన ఆలయ కమిటీ చైర్మన్ బాల వెంకటరెడ్డికి విరాళాన్ని అందజేశారు. దాతలు అందించిన విరాళాన్ని ఆలయ పరిధిలో జరుగుతున్న రేకుల షెడ్, డైనింగ్ హాల్ నిర్మాణ పనులకు ఉపయోగిస్తామని కమిటీ చైర్మన్ తెలిపారు. వీటి నిర్మాణం కోసం రూ.7 లక్షల ఖర్చవుతుందని మరింత మంది దాతలు స్వామివారి భక్తులు విరాళాలు అందించి సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆలయ పూజారి రవి స్వామి, అన్నయ్య,రఘు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

విశాలాంధ్ర - హొళగుంద: రాష్ట్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాలతో వచ్చే నెల ఏడో తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జీలు పులికుంట్ల గోపి, దుమ్మ వెంకటేశ్వర్లు అన్నారు. మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ కంచప్ప ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పల్లెలో ఎమ్మార్పీఎస్ దండోరా జండా ఎగరవేయాలని కోరారు ఎస్సీ వర్గీకరణ సుదీర్ఘ ఉద్యమం చరిత్ర పార్టీలు చేసిన మేలు ఇబ్బందులు గురించి వివరించారు. మండల ఎంఆర్పిఎస్ కమిటీ అధ్యక్షులుగా మృత్యుంజయ, ఉపాధ్యక్షులుగా దేవేంద్ర, ప్రధాన కార్యదర్శిగా సాయివేష్, కార్యదర్శిగా మల్లికార్జునల, ప్రచార కార్యదర్శిగా వీరేష్, సిద్దు, ఉలుగప్ప, ఉలిగేష్ కార్యవర్గ సభ్యులుగా, గౌరవ అధ్యక్షులుగా బసప్ప, వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. సమావేశంలో నియోజకవర్గ కో కన్వీనర్ మల్లికార్జున, ఎమ్మార్పీఎస్ నాయకులు లింగంపల్లి శేషగిరి, దేవప్ప, వెంకటేష్, రాజా, యోహాన్, దుర్గాప్రసాద్, పల్లె ఈరన్న, గోవర్ధన్, మల్లి, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వర స్వామికి పల్లకి సేవ

విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని యాగంటి ఉమామహేశ్వరుడి దేవస్థానం నందు సోమవారం ఉమా మహేశ్వరుడికి పల్లకి సేవ నిర్వహించారు. సేవలో ఆలయ కార్య నిర్వహణాధికారి బి.చంద్రుడు, పాతపాడు సర్పంచ్ మహేష్ రెడ్డి, యాగంటిపల్లె ఉప ఉప సర్పంచ్ మౌళీశ్వర రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

పొలాల్లోకి దూసుకెళ్లిన లారీ

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని పెద్దబోదనం గ్రామ సమీపంలో 40వ జాతీయ రహదారిపై వేగంగా వస్తున్న ఆక్సిజన్ లోడుతో వస్తున్న లారీ ఒక్కసారిగా పొలాల్లోకి దూసుకెళ్లింది. కర్నూలు నుంచి కడప వైపు ఆక్సిజన్లోడుతో వెలుతున్న లారీ పెద్దబోధనం గ్రామ సమీపానికి చేరుకోగానే డ్రైవరు మద్యం మత్తులో వెళ్లాడా, లేక ప్రమాదవశాత్తు వెళ్లాడో పొలాల్లోకి లారీ దూసుకెళ్లింది. ఈ ఘటనలో లారీ డ్రైవర్కు స్వల్ప గాయాలయ్యాయి.

డెమోక్రటిక్ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నియామకం

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా: మండల కేంద్రంలో సోమవారం డిఎస్‌యు జిల్లా నాయకులు రంగస్వామి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ నూతన ఎన్నిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాయలసీమ ఇంచార్జ్ శరత్ హాజరయ్యారు. రాయలసీమ జిల్లాల ఇన్చార్జి ఆర్.శరత్ ఆధ్వర్యంలోనంద్యాల జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. డిఎస్‌యు జిల్లా అధ్యక్షులు వేటూరి రంగస్వామి, కార్యదర్శులుగా మద్దూరు వీరబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాయలసీమ ఇన్చార్జ్ ఆర్ శరత్ మాట్లాడుతూ, విద్యా వ్యవస్థను కాపాడటమే డెమోక్రటిక్ స్టూడెంట్ యూనియన్ లక్ష్యం అని, డెమోకటిక్ స్టూడెంట్ యూనియన్ సమావేశంలో ఆర్ శరత్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, విద్య వ్యవస్థను పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తూ విద్యను నాశనం చేస్తున్నార అయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం స్కీం కింద రాష్ట్రంలో 80 లక్షల మంది విద్యార్థులు ఉంటే కేవలం 67 లక్షల విద్యార్థులకు మాత్రమే తల్లికి వందనం వర్తించిందని ఆయన అన్నారు. తలికి వందనం అందరిని మిగతా విద్యార్థులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి కనిపించలేదా అని ఆయన అన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం చాలా సిగ్గుచేటని,దేశంలో నరేంద్ర మోడీ బిజెపి జాతీయ నూతన విద్య విధానంతో విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందనారు. నరేంద్ర మోడీ తీసుకొస్తున్న విధానాలు కార్పొరేట్ కి మేలు చెయ్యడమే అని ఆయన అన్నారు. విద్య వ్యవస్థను కాపాడుకోవడం కోసం విద్యార్థులు అంత కాలిసి కట్టుగ పోరాటం చేయాలని డిఎస్‌యు సమావేశంలో పిలుపునిచ్చారు. డిఎస్‌యునాయకులు శేఖర్, నవీన్, రాజు పాల్గొన్నారు.

గ్రామ సర్వేల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలాల్లో పనిచేస్తున్న గ్రామ సర్వేయర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గ్రామ సర్వేయర్ల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మహబూబ్ బాష, మండల అధ్యక్షుడు మధుసుదన్‌రావులు తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ ఐదేళ్ల సర్వీస్ పూర్తయిన ఎటువంటి ప్రయోజనాలు చేకూరలేదన్నారు. రేషనలైజేషన్ బదిలీ ప్రక్రియ విధానంలో తమకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. జనాభా ప్రాతిపదికన కాకుండా రెవెన్యూ విలేజ్ విస్తీర్ణం మేరకు రేషనలైజేషన్ చేయాలన్నారు. ఉద్యోగుల సమ్మతి మేరకే వివిధ శాఖలకు వివిధ స్థానాలకు బదిలీ చేయాలన్నారు. పదోన్నతి ఇచ్చి రేషనలైజేషన్ పూర్తి చేసి బదిలీ చేయాలన్నారు. అంతర్ జిల్లా బదిలీ చేస్తూ గ్రామ స్థాయి ఉద్యోగులమైన తమకు సొంత మండలంలో పనిచేసే అవకాశం కల్పించాలన్నారు. రీ సర్వే చేసిన గ్రామాలకు సంబంధించిన టీఎ,డిఎ బిల్లులను, జిటి జివి బిల్లులను వెంటనే అందజేయాలన్నారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు పెన్‌డౌన్ చేసి నిరసన కార్యక్రమాలు చేబడుతామన్నారు. అనంతరం తహసీల్దారు విజయ్‌కుమార్, ఎంపీడీవో రాజేంద రాజేంద్ర ప్రసాద్ డిప్యూటీ ఎంపీడీఓ తాహీర్‌హుసేన్‌లకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్లు శ్యామల రసూల్ గౌస్ శారద ప్రకాష్ పావని తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

విశాలాంధ్ర- పత్తికొండ: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు చాముండేశ్వరీ, రాధ, రజనీ, పద్మజ, శారద, గీతాంజలి సేవలు మరువలేనివని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కాటం శ్రీదేవి అన్నారు. సోమవారం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయనీలు మన పాఠశాలకు చేసిన సేవలను ఎప్పటికీ మరచిపోకూడదన్నారు. పాఠశాలలో విద్యను బోధించి అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు నేడు బదిలీపై వెళుతున్నందుకు బాధగా ఉందన్నారు. విద్యార్థినీ లు విద్యా బుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా శ్యాంప్రకాష్ ముఖర్జీ వర్ధంతి

విశాలాంధ్ర - హొళగుంద: బీజేపీ వ్యవస్థాపకులు శ్యాం ప్రకాష్ ముఖర్జీ వర్ధంతిని సోమవారం మండల కన్వీనర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. శ్యాం ప్రకాష్ ముఖర్జీ చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ నేషనల్ మెంబర్ చిదానంద మాట్లాడుతూ శ్యాం ప్రకాష్ ముఖర్జీ రాజకీయ వేత్తగా, ఆర్థికవేత్తగా, తత్వవేత్తగా, మంచి పార్లమెంటరీయన్‌గా ఎదిగారని కొనియాడారు. ప్రధాని నెహ్రూ ఆయంలో మంత్రిగా పనిచేసే నెహ్రూతో నివేదించి మంత్రి పదవికి రాజీనామా చేశారన్నారు. కార్యక్రమంలో ఏపీ నాయకులు జగన్ ఆచారి, కాశీ విశ్వనాథ్, బే నకప్ప, మల్లి, జాన్ టి వీరేష్, నిజగుణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : బిజెపి ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతిక, ఆర్థిక జాతీయవాదమే పునాదిగా, భారతీయ సనాతన ధర్మరక్షణే ధ్యేయంగా భారతీయ జన సంఘ్ ను స్థాపించిన మార్గదర్శి అని, అఖండ భారతమే ఆదర్శంగా దేశ ప్రజల సంఘటితమే సిద్ధాంతంగా పనిచేసిన కర్మశీలి అని, ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహి చలేగా అని నినదించిన ధైర్యశాలి అని కొనియాడారు. పార్టీ నాయకులు నాగేశ్వరరావు, అరుణ, చాందిని, మధు, గోపాల్, బాలముని, ఈశ్వర్, ఆచార్య రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

టైపిస్ట్‌గా విధుల్లో చేరిక

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి మండల పరిషత్ కార్యాలయంలో టైపిస్ట్‌గా రూపేషిరాజ్ సోమవారం విధుల్లో చేరారు. స్థానిక కార్యాలయంలో నియామకపత్రాలను ఎంపీపీ వీరభద్రుడు, ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్‌లకు అందజేసారు. ఇదిలా ఉండగా రూపేషి రాజ్ తండ్రి భాస్కర్‌రాజ్ మండలంలోని జ్ఞానాపురం మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందాడు. కారుణ్య నియామకం క్రింద అతని కుమార్తె రూపేషిరాజ్‌కు అధికారులు టైపిస్ట్‌గా నియమించారు. తోడేండ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య, కార్యాలయ సీనియర్ సహాయకులు నరసింహులు, జూనియర్ సహాయకులు బషీర్,ఎంసీఓ రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

ఆధార్ సేవలను సద్విని యోగం చేసుకోండి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోనేటి నుండి నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక ఆధార్ సేవ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గోపికృష్ణ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నేటి నుండి నాలుగు రోజులపాటు ఆయా గ్రామాలలోని గ్రామ సచివాలయాల వద్ద ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:30 వరకు ప్రత్యేక ఆధార్ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గోపికృష్ణ తెలిపారు. 24న తంగడంచ, జూపాడు బంగ్లా1,25 న తర్తూరు, జూ పాడు బంగ్లా 2,26 న మలేం 1, జూపాడు బంగ్లా 2,27న తాటిపాడు,మల్లెం 1, తేదీలలో ఆయా గ్రామాలలోని గ్రామ సచివాలయాల వద్ద ఆధార్ స్పెషల్ డ్రైవ్ క్యాంపులు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ ఆధార్ క్యాంపులో చిన్న పిల్లల నమోదు పేరు అడ్రస్ మార్పులు చేర్పులు వంటి వాటిని ప్రత్యేక మొబైల్ ఆధార్ క్యాంపులో సరి చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఆయా గ్రామాల లోని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

కూటమి ప్రభుత్వంతో విద్యాభివృద్ధి

విశాలాంధ్ర - ఆస్పరి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతో విద్యారంగ అభివృద్ధి సాధ్యపడుతోందని టీడీపీ యూత్ నాయకులు సతీష్ కుమార్, మేకల రంగనాథ్, యుగంధర్, జనసేన సీనియర్ నాయకులు సోమ శేఖర్‌లు అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అమ్మ ఒడి పేరుతో ఇంట్లో ఒక్క విద్యార్థికి మాత్రమే నగదు ఇచ్చేవరన్నారు. ఇప్పుడు ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అందరికీ తల్లికి వందనం కింద రూ.15 వేలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. పేద విద్యా ర్థులకు ఉన్నత విద్యను అందించే దిశలో ప్రభుత్వం ఆర్థికంగా చేయూత ఇవ్వడమే కాకుండా పాఠ్య పుస్తకాలను ఉచితంగా అందిస్తోం దన్నారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో అర్హులైన అధ్యాపకుల ద్వారా విద్యను అందించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం తోనే నిరుద్యోగులు, యువత, విద్యారులకు న్యాయం జరుగుతుందన్నారు. విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి మంచి పౌరులుగా ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, టీడీపీ యూత్ నాయకులు మారేష్, ఎస్.మహేష్, జనసేన నాయకులు వీరేష్, మనోజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె మండల వ్యాప్తంగా రైతులు ఉమ్మడి ఎల్‌పిఎం తొలగించుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని బనగానపల్లె తహసిల్దార్ బి.నారాయణ రెడ్డి తెలిపారు. రీ సర్వేలో రైతులకు జాయింట్ ఎల్‌పిఎంగా నమోదు చేయడం వల్ల ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఈ నెల 30 వరకు ఉమ్మడి ఎల్‌పిఎం నమోదైన రైతులు 50 రూపాయలు గ్రామ సచివాలయాల్లో చెల్లించి వ్యక్తిగత ఎల్‌పిఎం మార్చుకునేందుకు రైతులకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. దీంతో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

గ్రామ వార్డు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆత్మకూరు తాలూకా అధ్యక్షులు కల్లూరి పెద్ద మస్తానయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి.అయూబ్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు పురపాలకు సంఘం ఆత్మకూరు పురపాలక సంఘం మేనేజర్ రవికుమార్ గ్రామ వార్డు ఉద్యోగుల సమస్యలను పరిష్కారం కొరకు వినతి పత్రం అందించారు. మొదట ప్రమోషన్ ఛానల్, రేషనైజేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ట్రాన్స్ఫర్లను జరపవలసినదిగా తెలియజేశారు. జాయినింగ్ తేదీ నుండి సర్వీస్ పరిగణలో తీసుకొని రెండు నేషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప, తాలూకా ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.అయోగ్ జాయింట్ సెక్రెటరీ మల్లేశ్వరి , మీనా కుమారి, విజయ కుమారి, సుజాత, కావ్య, నాగమల్లేశ్వరి, ఉషారాణి, సరిత, రియాజుల్లా పాల్గొన్నారు.

తల్లికి వందనంతో మహిళల ఆనందం

విశాలాంధ్ర - వెలుగోడు : కూటమి ప్రభుత్వం తమ పిల్లలకు అందించిన తల్లికి వందనం పథకం అమలుతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక 2వ సచివాలయం వద్ద గల రైతు భరోసా కేంద్రం ఎదురుగా మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి సోమవారం థాంక్స్ సీఎం అంటూ పాలాభిషేకం చేశారు. మహిళా కుట్టు సెంటర్‌లో గల 53 మంది మహిళలకు తల్లికి వందనం పథకం కింద తమ పిల్లలకు రూ.10లక్షలు అందినట్లు మహిళలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, సీఎం చంద్రబాబుకు, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుట్టు శిక్షణ మహిళలతో పాటు టిడిపి నాయకులు శేషి రెడ్డి, అబ్దుల్ కలాం, మోమిన్ రసూల్, ఖలీల్, డా జాకీర్ హుసేన్, రఘు స్వామి రెడ్డి, హిదాయత్, పాల శంకర రెడ్డి, అమిర్ హంజ, వీరభద్రుడు, హుస్సేన్, ముజీబ్, కోఆర్డినేటర్ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సర్వేయర్ల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : గ్రామ సర్వేయర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సర్వేయర్లు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేల సంఘం పిలుపుమేరకు సోమవారం గ్రామ సర్వేయర్లు నల్ల బ్యాడ్జీలను ధరించి తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో ప్రసాద్ రెడ్డిలకు వేరువేరుగా సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తమ సమస్యలను పరిష్కరించేంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు. జీవో నెంబర్ ఒకటి ప్రకారం హేతుబద్ధీకరణలో భాగంగా మిగులు సిబ్బంది 4722 మంది గ్రామ సర్వేయర్ల భవిష్యత్తుపై సమగ్ర నివేదిక ఇవ్వాలని, గ్రేడ్ 3 నుండి గ్రేడ్ 2 గా హోదా మారినందున పే స్కేల్లో మార్పులు చేయాలని తెలిపారు. జిల్లాలలో సీనియారిటీ లిస్టును ప్రచురితం చేయాలని, గ్రేడ్ వన్ స్ప్రింగ్ ఫైనల్ చేయాలని అర్హులైన వారికి పదోన్నతి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనికోరారు. తమ సమస్యల ప్రభుత్వం పరిష్కరించకుంటే ఈనెల 25 నుండి రిలే నిరాహార దీక్ష చేపడతామని వారు హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో గ్రామ సర్వేయర్లు శశి తేజ రాయల్,సురేష్,భాస్కర్ రెడ్డి, కుళాయి రెడ్డి, సుధాకర్,కుళాయి స్వామి, దేవేంద్ర,జగదీష్,సురేష్ బాబు, కౌసల్య, అరుణ,నీలావతి తదితరులు పాల్గొన్నారు.

సొంత మండలాలలో పని చేసే

వెసులుబాటును కల్పించాలి

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : సచివాలయ ఉద్యోగులు స్వంత మండలంలో పనిచేసే వెసులుబాటును ప్రభుత్వం కల్పించాలని సచివాలయ సిబ్బంది డిమాండ్ చేశారు. ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం సచివాలయ ఉద్యోగులు తమ సమస్యలపై ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ ఉద్యోగుల సంఘ నాయకుడు బాలస్వామి ఆధ్వర్యంలో కమిషనర్ కిశోర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ సచివాలయం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

ఎస్పీవై రెడ్డి స్మార్ట్ సిటీ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఎస్పీవై రెడ్డి స్మార్ట్ సిటీ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలనీ కాలనీవాసులు అసిస్టెంట్ కమిషనర్‌ను సోమవారం కోరారు. ఈ సందర్భంగా 38వ వార్డు వైఎస్ఆర్ నగర్ టీడీపీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు మాట్లాడుతూ ఎస్పీవై రెడ్డి స్మార్ట్ సిటీ కాలనీ ఏర్పడి దాదాపు 5 ఏళ్ళైనా, అక్కడ దాదాపు వంద కుటుంబాల జనాభా ఉన్నా, ఆ కాలనీ మున్సిపాలిటి పరిధిలో ఉన్నా కాలనీవాసులకి మున్సిపాలిటీ నుంచి వచ్చే ప్రయోజనాలు ఏమి లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కాలనీవాసులకి మ్యాపింగ్ లేకపోవడం వలన ఎలాంటి గుర్తింపు లేకుండా పోయిందని, గత వైసిపి ప్రభుత్వంలో ఆఫీస్ ల చుట్టు తిరిగినా వారిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాలనీవాసులు సదరు విషయాన్ని 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడుకు తెలియపరచగా ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర న్యాయ, మైనార్టీశాఖ మంత్రి ఫరూక్ దృష్టికి తేగా, మంత్రి ఆదేశాలతో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్‌ని కలిసి వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన కమిషనర్ వార్డు అడ్మిన్ కు తెలియపరచగా త్వరలోనే మ్యాపింగ్ ప్రక్రియ మొదలుపెట్టి అన్ని కుటుంబాలకు మ్యాపింగ్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో కాలనీ ప్రజలు ఫరూక్, ఫిరోజ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

బదిలీపై వెళ్తున్న సమాచార శాఖ డీఐపీఆర్ఓకు ఘన వీడ్కోలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నూతనంగా నంద్యాల జిల్లా ఏర్పడినప్పటి నుంచి డిపిఆర్ఓగా, ఇంచార్జీ డీఐపీఆర్ఓగా సమర్థవంతంగా పనిచేసి అన్నమయ్య జిల్లాకు బదిలీ అయిన జె.మల్లికార్జునయ్యకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది సోమవారం కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లికార్జునయ్య నుంచి నూతనంగా డిఐపిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన సీహెచ్ పురుషోత్తం, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, పబ్లిసిటీ అసిస్టెంట్లు ఆంజనేయులు, ఇఫ్తకర్ అహ్మద్, ఇతర అధికారులు, సిబ్బంది డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్య చేసిన సేవలను కొనియాడారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని వివరించారు. డిపిఆర్ఓగా ఇక్కడ పనిచేసిన కాలంలో సమాచార శాఖకు జిల్లా ఉన్నతాధికారులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో గుర్తింపు వచ్చిందని, శాఖలోని ఉన్నతాధి కారుల మన్ననలు అందుకున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్య మాట్లాడుతూ నూతన జిల్లాలో ఒడిదుడుకులను అధిగమించి జిల్లా ఉన్నతాధికారులు, డిఐపిఆర్ఓ సిబ్బంది, మీడియా మిత్రుల సహకారంతో సమాచార శాఖలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలిగానన్నారు. ప్రతీ ఒక్కరి సహకారం వల్లే విజయవం తంగా విధులను నిర్వహించామని, ఇక్కడ చేసిన సేవలు ఎంతో సంతృప్తినిచ్చాయని, ఇందుకు సమష్టి కృషే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.